అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -124 శుక్రవారం 25 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తెలంగాణ కులగణన ఒక మైల్ స్టోన్

## తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- మోడీ ఒరిజినలో బీసి కాదు...
- కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు





**న్యూఢిలీజులై24(జర్నలిస్ట్ వార్త):** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు.



## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

2లో.

ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు

బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

## భారత టెక్కీలను దూరం పెట్టండి

అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి

గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన



**వాషింగ్టన్,జులై24(జర్నలిస్ట్ వార్త):** -గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. మిగతాది 2లో...

## రాష్ట్రాన్ని వీడని ముసురు



- నిండుకుండల్లా రిజర్వాయర్లు
- మునిగిన లోతట్టు ప్రాంతాలు
- జలమయమైన రహదారులు
- శ్రీశైలం వద్ద రెండు గేట్లు ఎత్తి దిగువకు నీరు
- భద్రాచలంలో పెరుగుతున్న నీటిమట్టం
- పొంచిఉన్న మున్నేరు ముంపు ముప్పు
- హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**జులై24(జర్నలిస్ట్ వార్త):**
మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలన్నీ అతలాకుతలం అయ్యాయి. రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. మురికి కాలువలు, డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వరదనీరు భారీగా ప్రాజెక్టుల్లోకి వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది

## మీ ఆశీర్వాదాలతో..

### మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

తెలంగాణ భవన్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ జులై24(జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని ఆయన తెలిపారు.





## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

## పారిశుధ్య పనులు చేపట్టిన పంచాయితీ అధికారులు

- పారిశుధ్య పనులు చెప్పటి,రోడ్డు కు అడ్డంగా వేసిన ముళ్ళకంచె తొలగించిన వైనం




**రాయపర్తి/జులై24(జర్నలిస్ట్ వార్త):**
జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో ఈ నెల 22 ప్రచురితమైన బంధన పల్లిలో పడకేసిన పారిశుధ్యం అనే కథనానికి గురువారం పంచాయితీ కార్యదర్శి స్పందించారు. గ్రామంలో రోడ్ల పై నిలిచిన వర్షపు నీటిని,డ్రైనేజీ కుప్పలను,రోడ్డుకు అడ్డంగా వేసిన ముళ్ళ కంచెకు తొలగించి బాటసారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేశారు. పారిశుధ్యం పనులు చేపట్టేలా కృషి చేసిన జర్నలిస్ట్ వార్త దినపత్రికకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


బంధన పల్లి లో

కనిపించని పారిశుధ్యం

- రోడ్ల పై నిలిచిన వర్షపు నీళ్లు. -పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు.
- ఇరు కుటుంబాల మధ్య ఏర్పడిన తగాదా తో సీసీ రోడ్డు గడ్డంగా ముళ్ళకంప

**రాయపర్తి/జులై21(జర్నలిస్ట్ వార్త):**
రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామంలో పారిశుధ్యం అటుకెక్కింది. గ్రామంలో ఎక్కడ చూసినా మురికి నీళ్లు, డ్రైనేజీ కుప్పలతో కాలనీ కంపు కొడుతోందనీ పలువురు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.గత 20 రోజులుగా ఓ రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన తగాదాతో ఏకంగా సీసీ రోడ్డుకు అడ్డంగా ముళ్ళ కంప మూసివేయడం తో బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదని అంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికినీరు రోడ్లపై నిలవడంతో నడవ లేక పోతున్నామని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలతో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్ళకంపను తొలగించి, పారిశుధ్య పనులను చేపట్టి,సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.






# భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**లండన్, జులై24(జర్నలిస్ట్ వార్త):** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. (?

# భారత టెక్కీలను దూరం పెట్టండి

**(మొదటి పేజి తరువాయి)**

టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# మీ ఆశీర్వాదాలతో..మరింత ఉత్సాహంగా ప్రజా సేవలో పాల్గొంటా : కేటీఆర్

**కేటీఆర్‌ను దీవించిన కేసీఆర్**



కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షుతో కలిసి ఆయన ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. తన తల్లిదండ్రులను కలిసిన ఆయన వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడిని ఆలింగనం చేసుకున్న కేసీఆర్ ఆయన్ను దీవించారు.మీరు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలి%ౌ% కేటీఆర్‌కు సీఎం రేవంత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

'మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలి%ౌ%' అని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ బర్త్‌డే విషెష్ తెలిపారు. నిత్యం ప్రజా సేవలో నిమగమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. **కవిత శుభాకాంక్షలు**

%తన అన్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య కేటీఆర్‌కు%ౌ% పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# రాష్ట్రాన్ని వీడని ముసురు

గురువారం సాయంత్రానికి ఇక్కడి నీటిమట్టం 22 అడుగులకు చేరింది. గత వారం భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 43 అడుగులకు చేరుకోగా, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్పటి నుంచి క్రమంగా మళ్లీ తగ్గిన గోదావరి ఇప్పుడు మళ్లీ పరవళ్ళు తొక్కుతోంది. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భద్రాద్రి రామాలయం వద్ద ఉన్న ప్రధాన స్లూఈజ్‌ను పరిశీలించారు. అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని, యాత్రీకులు స్నానాల ఘాట్ వద్దకు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరోవైపు తాలిపేరు ప్రాజెక్టు కూడా నిండుకుండలా మారింది. దీనితో ఇక్కడి నుంచి నీళ్లను దిగువకు విడుదల చేస్తున్నారు. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరడంతో, భద్రాచలం వద్ద మరో రెండ్రోజులపాటు గోదావరిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నదని నీటి పారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఎగువ రాష్ట్రాలతో పాటు తెలంగాణలోనూ భారీగా కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్లు నిండుకుండల్లా మారాయి. వాటిలో జలకళ ఉట్టిపడుతోంది. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదిలాగే కొనసాగితే మరో మూడ్రోజుల్లో నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుతుంది. ఈ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, గురువారం రాత్రికి 577 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,21,400 క్యూసెక్కుల నీరు వస్తుండగా, సాగర్ కుడికాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడుమ కాలువ విద్యుదుత్పత్తి కేంద్రం ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు మొత్తంగా 6,283 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేశారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ నుంచి 1,01,785 క్యూసెక్కుల మీరు వస్తుండగా శ్రీశైలం డ్యామ్ రెండు గేట్లను 10 అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే, జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద తగ్గడంతో గేట్లను మూసివేశారు. జూరాల సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా 8.9 టీఎంసీల నీరు ఉంది. ఇన్‌ఫ్లో 57 వేల క్యూసెక్కులు వస్తుండగా విద్యుత్ కోసం 38,803 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750, బీమాకు 650, కోయిల్‌సాగర్‌కు 315, కుడి కాలువకు 820, ఎడమ కాలువకు 550 క్యూసెక్కులు మొత్తం 42,134 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు.

# ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను

- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం
- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
-ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**వైరా/జులై24(జర్నలిస్ట్ వార్త):** ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను. విస్మరించనని. ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని. గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని. వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో. న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణ కులగణన ఒక మైల్ స్టోన్

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా

ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను



చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

## దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా

### ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి

### ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జులై24(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో

మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి



చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## గుడుంబా అమ్ముతూ సరఫర చేస్తున్న అరుగురిపై కేసు నమోదు

**కన్నాయిగూడెం, ఎస్సై, వెంకటేష్,**




**కన్నాయిగూడెం/జులై24(జర్నలిస్ట్ వార్త):** మండలంలో గుడుంబా అమ్ముతు సరఫరా చేస్తున్న వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేయడం జరిగిందని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ తెలిపారు, గుడుంబా అమ్ముతున్నవారు, 1.కాల్వచర్ల రాజన్న 2, కుమ్మరి నారాయణ, గుడుంబా సరఫరా చేసే వారి పేర్లు 1, సునార్కని సత్యం, 2. సునార్కని సంతోష్, 3. దుర్గం మహేందర్, 4, అసరెల్లి రవి, లను స్థానిక తహశీల్దార్ సయ్యద్ సర్వర్ ముందు ఆరుగురిని బైండొవర్ చేయడం జరిగిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు, సంవత్సర కాలంలో మళ్ళీ గుడుంబా అమ్మిన సరఫరా చేసిన ఆరు నెలలు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమాన విధించబడుతుందన్నారు

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**యుఎస్పిసి, నాయకులు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు.**



**కన్నాయిగూడెం/జులై24(జర్నలిస్ట్ వార్త):** ఉపాధ్యాయ విద్యారంగ, సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పోడెం సమ్మయ్య, పల్లె నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన మూడు దశల కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపైన గురువారం రోజున కన్నాయిగూడెం తహసీల్దార్ సయ్యద్ సర్వర్ కు ప్రాతినిధ్యం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యం చేస్తుంది అన్నారు, ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేసి ఈనెల చివరిలోగా పూర్తి చెయ్యాలన్నారు, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలన్నారు, ప్రాథమిక పాఠశాలలకు 5571 పిఎస్ హేచ్ యం పోస్టులు మంజూరు చెయ్యాలన్నారు. డి ఎడ్, బిఎడ్.అర్హతలు ఉన్న ప్రతి ఎస్జీటీ పిఎస్ హేచ్.యం ప్రమోషన్ కు అవకాశం కల్పించాలన్నారు, గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్ సవరించాలనీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వంగ పాపయ్య, వి. శ్యామ్ సుందర్, బి. కోటి, పి. శివరామకృష్ణ, ఎమ్. చిట్టిబాబు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# నిండుకుండల బయ్యారం చెరువు

**మూడు అడుగుల ఎత్తుతో మత్తడి -జిల్లా నలుమూలల నుండి పర్యాటకులు సందడి.**

**మహబూబాబాద్ బ్యూరో/జులై24(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లాలోనే బయ్యారం చెరువు కాకతీయులనాటి పెద్ద చెరువు. గత రెండు రోజులుగా ఏజేన్సీ అటవీ ప్రాంతాలలో ఎగువన కురుస్తున్న వర్షానికి పంది పంపుల,మసి వాగు,కొంగర వాగు,ఇతర చిన్న వాగుల నుంచి వరద నీరు తో నిండుకుండలా మారింది .గురువారం చెరువులో 19 అడుగులకు నీరు చేరి ,మూడు ఫీట్ల మేర మత్తడి పోస్తుంది. చెరువు సుమారుగా 400 నుండి 500 హెక్టార్ల మేర విస్తీర్ణం నీరుఆక్రమించి ఉంది. చెరువు కింద సుమారుగా 15 నుండి 16 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు చెరువు నుండి ఆయకట్ట సాగుదారులకు సేద్య భూములకు నీటిని అందిస్తూ సస్యశ్యామలంగా మారుతుంది. 1997 సంవత్సరంలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా మారినా, నేటికీ ఏ ప్రభుత్వం నిధులు వెచ్చించి పూర్తి స్తాయిలో అభివృద్ధి జరగలేదు. చెరువు కింద ప్రధాన కాలువలు చెత్తతో నిండి ఉంది. 2025 -26 ఖరీఫ్ పంట కాలంలో రైతులు వరి నాట్లు వేసేందుకు తమ పొలం పొలంలో నిమగ్నమై ఉన్నారు కొంతమంది రైతులు వరిని వెదజల్లు పద్ధతిలో విత్తనాలు నాటుకున్నారు. చెరువుకు మూడు అలుగులు ఉండటం బయ్యారం చెరువు ప్రత్యేక విశిష్టత. 16.5 అడుగులకు పెద్ద అలుగు మత్తడి పోస్తూ ఉంటుంది .18 నుంచి 19 అడుగులకు నీరు చేరితే రెండవ,అలుగు మత్తడి పోస్తుంది. అంతకంటే ఎక్కువ వరద నీరు చెరువులోకి వచ్చినా,20 ఫీట్లపైన ఎంత మేర వరద వచ్చినా ,మూడవ అలుగు నుండి చెరువులో నీరు గరిష్ట స్థాయిలోనీరు నిల్వ లేకుండా మూడు అలుగుల నుండి బయటికి వరద నీరు ప్రవహిస్తుంది. రెండు అలుగుల మత్తడితో అలిగేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. చెరువు కింద ఆయకట్టు రైతులు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై బిజీబిజీగా గడుపుతున్నారు.అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంత రైతులకు కల్పతరువుగా పేరు పొందింది.చెరువును చూసేందుకు జిల్లా నలు మూలల నుండి పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివస్తూ పకృతి రమణీయ తను ఆశ్వాదీస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.

# బయ్యారం ఎస్బిఐ బ్యాంకులో

## బంగారు నగలపై లోన్ కోసం రైతులు ఇబ్బందులు

**వ్యవసాయ పెట్టుబడుల సీజన్ లో బ్యాంక్ ల సేవలు అరకొర.**




**మహబూబాబాద్ భ్యూరో/ జులై24(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్ ,గ్రామీణ వికాస్ బ్యాంక్ ,రైతు సహకార బ్యాంక్, ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి. మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వారి అవసరాల కోసం బ్యాంకులలో క్రాప్ ,బంగారు నగల పై లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతు వ్యవసాయ పెట్టుబడులు కోసం నగదు రాక పడిగాపులు కాస్తూ, తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఏజేన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా,పట్టా పాస్ బుక్ లు రాక,లేక,రైతులు ప్రయివేటు, బ్యాంకు లను ఆశ్రయించి తమ అవసరాల తీర్చుకుంటున్నారు.బయట ప్రైవేటు అప్పులు పుట్టుక పోవడం,గతంలో వడ్డీ వ్యాపారం పేరిట కొంతమంది మండలంలో కోట్ల రూపాయలతో ఐపి పెట్టి, ఉడాయించారు.దీనితో ప్రయివేటు వడ్డీ వ్యాపారులు బయట వ్యక్తులకు డబ్బులు ఇవ్వాలంటే భయపడి పోతున్నారు.బయ్యారం ఎస్ బి ఐ బ్యాంక్ లో ఈ మధ్య కాలంలో బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో అవసరాల కోసం రైతులు తమ పెట్టుబడి కోసం 20 రోజుల నుండీ, బ్యాంకు ఖాతా దారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.

దీనిపై బ్యాంకు క్యాషియర్ నాగరాజు వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరే ప్రాంతం వెళ్లారని, రోజు బ్యాంకు లావాదేవీలు నడవడానికి ,తాత్కాలిక మేనేజర్ ను బయ్యారం బ్రాంచ్ కు అధికారులు పంపిస్తున్నారని, బంగారంపై లోన్ పొందాలంటే కొత్త మేనేజర్ రావాల్సిందే.నా చేతిలో ఏమి లేదు.



బయ్యారం ఎస్బిఐ బ్యాంకు లో ఖాతా ఉన్నా, మా వ్యవసాయ పెట్టుబడి కోసం, డబ్బులు బయట దొరకడం లేదని,బంగారం పై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్న రుణం పొందలేకపోతున్నా ,వ్యవసాగు పెట్టుబడి గగణంగా మారింది.

**బ్యాంకు ఖాతా దారుడు**
**:రైతు ఇంద్రారెడ్డి**

## మండలంలో గిరిజనేతర రైతులకు భూ హక్కు పత్రాలు కల్పించాలని స్తానికులు ఎమ్మేల్యే కు వినతి



**మహబూబాబాద్ భ్యూరో/జులై24(జర్ణలిస్ట్ వార్త):**బయ్యారం మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటన సందర్భంగా నారాయణపురం గ్రామంలో గిరిజన ,గిరిజనేతర రైతులకు భూములకు సంబంధించిన హక్కు పత్రాలు కల్పించాలని,సాగు రైతులకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని కోరుతూ,రైతుబంధు రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయాలని, 70 సంవత్సరాల నుంచి గిరిజనేతరులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని, భూములకు హక్కు పత్రాలు కల్పించాలని, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను తెలియజేస్తూ, ఎమ్మేల్యే కువినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జె గణేష్ జె వంశి బి.కోటి. జవాజ మల్లేశ్వరి. సాగర్ సురేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘణంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ భ్యూరో/ జులై24(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పాల్గొని వేడుకలను నిర్వహించారు .అనంతరం బయ్యారం ,గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి గ్రస్టులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ,వారిచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అనేక సంక్షేమ పథకాలను వదిలివేసి, తమ మార్కు కోసం, అమలు కాని హామీలను ప్రకటించి, గద్దెను ఎక్కారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ ఇరుప రాజేష్ ,మమత, సంపత్,శ్రీను, లక్ష్మణ్ నాయక్,గంగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దంత పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

**- హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి.**






**వర్ధన్నపేట/జులై24(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు దంత పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలనివర్ధన్నపేట హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో డాక్టర్ ఎం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐసిపిఏ కంపెనీ సౌజన్యంతో ఉచిత దంత వైద్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి, దంత వైద్యులు భరత్ రెడ్డి లు మాట్లాడుతూ, పిల్లలు దంతాల సంరక్షణకు దంత వైద్యుల సూచనల మేరకు అవగాహనతో ఉండాలన్నారు. నోటి ఆరోగ్యం శారీరక ఆరోగ్యానికి సూచిక అని తెలిపారు. చిన్నపిల్లల్లో పాల పండ్లు శాశ్వత పళ్ళు వ్యత్యాసాల వల్ల ఎగుడు దిగుడుగా వస్తాయని ఆరు నెలల్లో ఒక్కసారి ధంత వైద్యుని కలవాలని సూచించారు.






చిన్నపిల్లలు పెద్దవారు వాడే పెద్ద బ్రష్ లు,పెద్దలు వాడే పేస్టులు, వాడ రాదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకించిన పేస్టులు,బ్రష్ లు, మౌతువాష్ లు, చిన్న స్కేలులు, పేపర్,గేమ్స్ చార్టులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన వసతి గృహ వార్డెన్ వీ రాందాస్ , హాస్పిటల్ ఆర్ఎంఓ భరత్, ఐ సి పి ఏ కంపెనీ నిర్వాహకులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**: వైద్యాధికారి డాక్టర్ సరోజ**



**చెన్నారావుపేట/జులై24(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందరర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది పుష్ప, సురేందర్, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి




**రాయపర్తి/జులై 24(జర్నలిస్ట్ వార్త):**ఈ నెల 30,31 తేదీలలో వరంగల్ లో జరుగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి కోరారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల నాల్గవ మహాసభ బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకారు సైన్యాలను ఎదుర్కొని నిజాం ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత సిపిఐ పార్టీ సొంతమని అన్నారు.గత 100 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోరాటాలను నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమేనని అన్నారు.ప్రస్తుతం దేశంలో ప్రజలు అనేక రకాల కొత్త కొత్త సమస్యలను ఎదుర్కొంటున్నారని, మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ప్రచార ఆర్భాటాలకే పరిమితమై ధనిక వర్గాల కోసం కార్పొరేటు వ్యక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికైనా పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేదంటే మోడీని గద్దె దింపే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.కె బాష్మియా,పనాస ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలంధర్,జిల్లా సమితి సభ్యులు ఎండి అక్బర్,గాజు యాకయ్య, మండల నాయకులు నర్సయ్య, నంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి/జులై24(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డిమండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గజవెల్లి ప్రసాద్, అనిరెడ్డి యకూబ్ రెడ్డి,కుక్కల భాస్కర్, దేదావత్ వెంకన్న, బొడ్డు రంగయ్య,బండి రాజబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,అనంతుల కృష్ణ రెడ్డి, పోగులకొండ వేణు, కుందూరు యాదగిరి రెడ్డి, పెద్దగోళ్ళ రాజు, బొమ్మెర వీరాస్వామి, ఎండీ యూసఫ్, పాము మనోహర్, బంకు యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, బొమ్మెర మహేష్, నేతవత్ మన్సుర్, భూక్య రవి, ఎండీ యకూబ్, నేతవత్ శ్రీధర్, గుగులోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### ప్రముఖ ఐటీ కంపెనీలు తెలంగాణ వైపు
### చూస్తున్నాయి అంటే అది కేటీఆర్ చలువే... బాల్నే వెంకన్న




**చెన్నారావుపేట/జులై24(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో. గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే మాట్లాడు తు.ప్రపంచంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది కేటీఆర్ చొరవేనని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కేటీఆర్ సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్,మండల ఉపాధ్యక్షులు.మండల అధికార ప్రతినిధి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల యూత్ ప్రెసిడెంట్, మండల యూత్ నాయకులు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,సొసైటీ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,మండల నాయకులు.గ్రామ పార్టీ అధ్యక్షులు.మాజీ వార్డ్ మెంబర్లు.గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పఠన నైపుణ్యాలను పెంపొందించాలి.

### మండల విద్యాశాఖ అధికారిణి .బైరి సరళ.



**చెన్నారావుపేట/జులై24(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు పఠన నైపుణ్యాలను పెంపొందించాలనిమండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండలం లోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం.చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం లను అందరూ ఉపాధ్యాయులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఈ సమావేశం లో ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో లైబ్రరీ గది ని ఏర్పాటు చేయాలని ,ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్ ను కేటాయించాలని తెలిపారు.ప్రతి పాఠశాలలకు గ్రంథాలయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ లైబ్రరీ ఏర్పాటు వలన విద్యార్థులలో పఠన నైపుణ్యం లు పెంపొందుతాయి అని ఎం.ఈ.ఓతెలిపారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ గ్రంథాలయ నిర్వహణ పై ఉపాధ్యాయులకు పూర్తిగా వివరించారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర రావు మరియు కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ లు రవీందర్ రెడ్డి, ఈర్య మరియు రిసోర్స్ పర్సన్ లు రవి,వెంకన్న, కే.రవి ,ఉపాధ్యాయులు, సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహాసభకు తరలి వెళ్లిన తల్లాడ జర్నలిస్టులు

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి బహదూర్..






**తల్లాడ/జూలై24(జర్నలిస్ట్ వార్త):** వైరాలో జరిగే టీయుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా సభకు గురువారం తల్లాడలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహదూర్, గౌరవాధ్యక్షులు టీకే ప్రసన్నన్ ప్రారంభించారు. తొలుత జర్నలిస్టులు తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి. ఐజేయు నాయకత్వం వర్ధిల్లాలి. అంటూ నినాదాలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీతో వైరాలో జరిగే సభలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు, ఇటుకల చలపతి గౌడ్, ఇనపనూరి కుటుంబరావు, విసనపల్లి శ్రీనివాస్, పిరోజ్, కొత్తపల్లి విజయ్, గొల్లమందల ప్రేమ్ కుమార్, కంపాటి రవి, నారపోగు ప్రసాద్, బోనాసీ శ్రీనివాసరావు, గొడ్ల నరసింహారావు, వేము విజయ్, రేగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వైరా/జూలై24(జర్నలిస్ట్ వార్త):** వైరాలోని అయ్యప్ప స్వామి దేవస్థానం పక్కన గల శబరి గార్డెన్ లో గురువారం మర్యాదపూర్వకంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తల్లాడ రైతు సోదరులు.కలిశారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లాడ రైతు సోదరులు తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం ఇచ్చి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా మార్కెటింగ్ పరిధిలోని తల్లాడ మండల పరిధిలోను ఆరు శీతల గిడ్డంగులు, రెండు కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలు, పది ప్రైవేట్ పత్తి కొనుగోలు కేంద్రాలు, 12 రైస్ మిల్లులు, రెండు దాల్ మిల్లులు కలవు అని మరియు తల్లాడ మండలంలో రైతు సోదరులు ప్రధానంగా పండించే పంటలు మిర్చి, వరి, పత్తి , మొక్కజొన్న పంటలు ఎక్కువ సాగులో తల్లాడ మార్కెట్ చెక్ పోస్ట్ భారీ ఎత్తున మార్కెట్ ఫీజు వసూల్ అవుతుందని సుమారుగా రెండు కోట్ల రూపాయలు పైగా రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో ఎక్కువ మార్కెట్ ఫీజు వసూలు చేయబడుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు కి విన్నవించడం జరిగింది. తల్లాడ పరిధిలో రైతు సోదరులకు కనీసమైన రైతు మార్కెటు వసతులు లేకపోవడం వలన రైతన్నలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. కావున తల్లాడ నందు నూతన మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు షెడ్లు, గోదాములు, అంతర్గత సిసి రోడ్లు, వే బ్రిడ్జి, విద్యుత్తు డ్రైనేజీ మొదలగు మౌలిక వసతులు కల్పించి నూతన మార్కెట్ త్వరగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతు సోదరులందరూ తుమ్మల నాగేశ్వరావు కి విన్నవించడం జరిగింది. రైతు సోదరులు మాటలు విన్న తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని మంత్రి , తుమ్మల రైతులకు హామీ ఇవ్వటంతో రైతు సోదరులు సంతోష్ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈ క్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, భూక్య అంజి ,వెంకటేశ్వర్లు, రామ్ అప్పారావు, కటికి కిరణ్,

కాంగ్రెస్ పార్టీ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# గ్రామపరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూలై24(జర్నలిస్ట్ వార్త)** :గ్రామపరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ.పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 38 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని జివిటిసి కేంద్రంలో వ్రాత, ప్రాక్టీకల్ పరీక్షలు అదే రోజు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.
పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.
ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్, సింగరేణి అధికారులకు సూచించారు.మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనితించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూలై24(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో వేగం పెంచాలని తెలిపారు. కాటారం డివిజన్ లోని పైలెట్ మండలాల్లో అన్ని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15వ తేది వరకు అన్ని దరఖాస్తులు విచారణ పూర్తి కావల్సి ఉందని స్పష్టం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, నీటి నిల్వల వల్ల దోమల విస్తరణను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు

**- తాత ఆశయాలను కొనసాగిస్తా.. - ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా..**







**హుజురాబాద్/జూలై24(జర్నలిస్ట్ వార్త):** స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు,ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహరావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిమానులు, నాయకులతో,కార్యకర్తలతో కలిసి ప్రణవ్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బిఆర్ఎస్ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,దుగ్గి దేవర వెంకట్ లాల్**



**తల్లాడ/జూలై24(జర్నలిస్ట్ వార్త):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు తల్లాడ మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మండల నాయకులు, యువజన నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువతీ,యువకులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పెంచారు..కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా కేటీఆర్ పని చేశారని గడచిన దశాబ్ద కాలంలో ఎన్నో వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొచ్చారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కేటీఆర్ ప్రధాన భూమిక పోషించారని,రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించడంలో యువకుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకురావడంలో ఆయనొక రోల్ మోడల్ గా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,మండల నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,బీసీ నాయకులు కోడూరి వీర కృష్ణ,పెరికే చిన్నబ్బాయి, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, నాయకులు బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కటిక నరసింహారావు, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**వైద్య అధికారి డాక్టర్ రత్నకుమార్**



**తల్లాడ/జూలై24(జర్నలిస్ట్ వార్త):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య అధికారి వైద్య అధికారి డాక్టర్ రత్నకుమార్ అన్నారు.మండల కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ రత్నకుమార్ గురువారం మాట్లాడుతూవాతావరణ మార్పులు, నీరు నిలవ ఉండటం , అపరిశుభ్రత వలన వర్షాకాలంలో డెంగీ, చికున్గున్యా,టైఫాయిడ్, మలేరియా కలరా,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నది.ప్రజలు అవగాహనతో ఉండాలి.పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి..నీరు నిలవకుండా చూసుకోవాలి ,దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలి,ప్లాస్టిక్ బకెట్లు,సీసాలు గ్లాసులు పాత టైర్లు ,వాడని తొట్టెలు , మొదలగు వాటిలో నీరు నిలవకుండా చూసుకోవాలి,,ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి.. కాచి చల్లార్చిన నీటిని తాగాలి,దోమ తెరలు వాడాలి,చిన్న పిల్లలు వృద్ధులు, గర్భిణీలు,, కిడ్నీ,గుండె వ్యాధులు ఉన్నవారు అప్రమత్తం గా ఉండాలి,జలుబు,దగ్గు , జ్వరం, వొళ్ళు నొప్పులు,వాంతులు, విరోచనాలు ఉన్నచో వెంటనే వైద్యులను సంప్రదించాలి ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రై డే చేస్తున్నాం,గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం,ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం,పంచాయతీ సిబ్బంది తో కలిసి పారిశుధ్య పనులను చేపడుతున్నాం,,అన్ని రకాల మందులు, పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి మండల వైద్య అధికారులు తెలిపారుద

# విద్యా హక్కు చట్టం అమలు చేయండి

**మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నీ కలిసిన సమాచార హక్కుచట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్**



**హైదరాబాద్/జులై24(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిచాలని, విద్యా హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతోపాటు డొనేషన్లు,వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని తీవ్ర ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుంచి వెళ్లగొట్టడం, హాల్ టికెట్లు, టీసీలు ఇవ్వక పోవడం వంటి దుర్మార్గపు చర్యల కు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ హీరో కిరణ్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జర్నలిస్టుల సంక్షేమం

**-ప్రభుత్వం ఏర్పాటు లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయం**




**సత్తుపల్లి/జూలై24(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.గురువారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్ల ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.. గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా తెలిపారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇస్తున్న చరిత్ర మాకే ఉందన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టులు మట్టా కుటుంబ సభ్యులన్నారు. వాళ్ల సంక్షేమం విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.

# చలో సిద్దిపేట ధర్మసాగర్ లో పోస్టర్ ఆవిష్కరణ



**ధర్మసాగర్/జూలై24 (జర్నలిస్ట్ వార్త):** భవన నిర్మాణ రంగాల కార్మికుల చలో సిద్దిపేట ధర్మసాగర్ లో పోస్టర్ ఆవిష్కరణ గురువారం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారాపు మహేందర్ మాట్లాడుతూ,సిద్దిపేట వేదిక గా ఈ నెల 28వ తేదీన జరిగే తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక మహా గర్జన సభకి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వివేక్ వెంకట స్వామి హాజరు కాబోతున్నారు కావున తెలంగాణ రాష్ట్ర కార్మిక లోకానికి ఎంతో శుభ సూచకం కార్మికులకు కనీస ఉపాధి అవకాశాలను మన హక్కుల కోసం ఏళ్ల తరబడి వేచి ఉన్న కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు తెలంగాణా గడ్డపై భిన్నమైన సంస్కృతి,సంప్రదాయా, కళ నైపుణ్యాలకు నిలయం తెలుగు గడ్డ ప్రతి విషయం లోనూ తెలంగాణకి ఒక ప్రత్యేకమైన స్థానం వుంది తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కూడా మా వంతు గా ప్రత్యేక పాత్ర పోషించడం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ఉన్న కళ సంపద ఏ ప్రాంతం లో లేదు. ఇన్నిన్ని కళలకి నిలయమైన తెలంగాణ ప్రాంతంలో మా కార్మిక లోకానికి మాత్రం నిజాం నవాబుల కాలంలో నుండి ఇప్పటి దాకా మాపై ఇంకా నిర్లక్ష్య వైఖరి ఏమిటో తెలియజేయాలని...చరిత్ర నిర్మాణం లో కీలకమైన పాత్రతో చారిత్రక వైభవాన్ని చాటేవాళ్ళం.అనేక ప్రమాదాల మధ్యన మరణానికి అతి చేరువలో చారిత్రక నైపుణ్యాన్ని చాటుతూ చెక్కుచెదరని కట్టడలని నిర్మించే వాళ్ళం అని అన్నారు కార్మిక మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుమేమే....కదా....మనం ఒక పవిత్ర ఆశయం తో మనమందరం మన కార్మిక సంక్షేమం కోసం పనిచేద్దాం సంక్షేమమే ధ్యేయంగా కార్మిక నిరుపేదల జీవితల్లోవెలుగు నింపుదాం. ఆత్మస్థైర్యం తో అవరోధలని అధిగమిద్దం.అన్ని రంగాల పురోగతి పునాదిగా సామాజిక,ఆర్థిక, సుస్థిరత సాధిద్ధం.కార్మిక సంక్షేమమే మన లక్ష్యంగా ముందుకు సాగుదాం

## జై కార్మిక జై జై కార్మికా....

తెలంగాణా రాష్ట్రంలో 1996 చట్టం వచ్చి ఏండ్లు గడుస్తున్న పూర్తి స్థాయి లో సంక్షేమానికి ఇంప్లిమెంటేషన్ కాకపోవడం గమనార్హం. పొద్దున్నే లేచి పోద్దుతో పోటీ పడి రెక్కలు ముక్కలు చేసుకుని వుండకపోతే ఈ తల తల మెరిసే భవనలు పట్టణాలు వుండేవి కాదు.సుదీర్ఘమైన మన శ్రమకి ప్రపంచ చారిత్రక కట్టడాలనీ చూస్తే ఇది మనవులేనా నిర్మించినది ఆచ్చర్యపడేంత అపూర్వ కళ శక్తి సంపద మనది. మన శక్తి సామర్థ్యాలతో నిర్మించిన కట్టడలే ఎక్కువ ప్రాముఖ్యత వహిస్తున్నవి క్షణ క్షణం ప్రమాదాల మధ్య చాలి చాలని కూలీ తో నిత్యం అర్ధాకలితో అనారోగ్య సమస్యల తో ఆర్థిక సమస్యల తో నిత్యం బతకాల్సి వస్తుంది ఈ సమాజానికి అందమైన రాజా భవణాలని కట్టి మనకి కనీసం వుండడానికి నిడలేని కార్మికులు ఎంతమంది వున్నారో లెక్కల్లో చెప్పలేము సంక్షేమ పథకాల విషయానికి వస్తే బోర్డు లో వున్న వేల కోట్ల రూపాయలని పరీక్షల పేరిట గత ప్రభుత్వాలు చేసిన తప్పిదమే నేటి ప్రభుత్వాలు చేస్తున్నవి. 11సంవత్సరాలుగా సంక్షేమ బోర్డు కి చైర్మన్ లేదు.కొన్ని రోజుల నుండి పలు సందర్భాలలో మాకు కార్మిక శాఖ మంత్రి కావాలని అనేక ప్రెస్ మీట్లో చెప్పడం జరిగింది మా కోరిక ను మన్నించి కార్మిక శాఖ మంత్రి గా వివేక్ వెంకట స్వామి గారిని నియమించడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా కోరికలని మా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దొరుకుతుంది అని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి రాష్ట్ర సలహా దారులు భూమా రమేష్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్ ధర్మసాగర్ నాయకులు ఎర్ర యాదగిరి,బైరాపక మనోజ్ లు తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులో యూరియా రైతులు అపోహాలకు లోన్ కావొద్దు

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి.**



**ధర్మసాగర్/జూలై24(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి యూరియా తీసుకురావడం జరిగిందని రైతులు ఎవరు కూడా అపోహలకు లోన్ కావద్దని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్నప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నడుపుతున్న ఎరువుల దుకాణాన్ని గురువారం సహాయ వ్యవసాయ సంచాలకులు హనుమకొండ ఆది రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఇప్పుడు 30% యూరియా అధికంగా సహకార సంఘాల ద్వారా పంపిణీ చేశామని, యూరియా కొరత గురించి పుకార్లు నమ్మొద్దని, ఇప్పటి అవసరం మేరకే అన్నదాతలు యూరియా తీసుకువెళ్లాలని కోరారు. వర్షా బావ పరిస్థితులలో నానో యూరియా ఉపయోగించాలని, ప్రస్తుతం 20% నానో యూరియా లభిస్తుందని పంటలపై పిచికారి చేసిన యెడల మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ అధికారులు రాజేష్, కవిత , ఏఈఓ దివ్య తదితరు ఉన్నారు.

# సత్తుపల్లి లో భారీ వర్షాలు..

## స్తంభించిన జనజీవనం

**సత్తుపల్లి/జూలై24(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి లో భారీ వర్షాలు కురుస్తుండటంతో జన జీవనం స్తంభించగా రోడ్లు పై వర్షపు నీరు ప్రవహిస్తున్నాయి.కాలువలు, డ్రైనేజీ లు పొంగి పొర్లుతున్నాయి. దాదాపు మండల వ్యాప్తంగా చెరువులు అన్ని జలకళ ను సంతరించుకుంటున్నాయి. ఎడతెరిపి లేని వర్షం కారణంగా జెవిఆర్ ఓసి, కిష్టరం ఓసి లలో బొగ్గు ఉత్పత్తి కి ఆటంకం ఏర్పడగా బాహుబలి మోటర్లతో నీటిని తొడుతున్నట్లు అధికారులు తెలిపారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరో రెండు రోజులు భారీ వర్షాలు....**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రోజు,రేపు భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఈ రోజు, రేపు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాలు నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆయా జిల్లాల అధికారులు సూచిస్తున్నారు. వాగులు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. విద్యుత్ స్తంభాలు వద్దకు వెళ్లకుండా, తడిసిన స్విచ్ లు, వైర్ లు ముట్టుకోకుండా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు.

